quicktodaynews.com

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 326 | బుధవారం 21 ఆగస్టు 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## హైకోర్టుకు చేరిన వేణుస్వామి వ్యవహారం

మహిళా కమిషన్ ఫిర్యాదులపై సవాల్

విచారణ నేటికి వాయిదా



7

## రైతురుణ మాఫీపై దొంగ లెక్కలు

మంత్రి ఉత్తమ్ సమాధానమే దీనికి జవాబు

రాజీవ్ విగ్రహం పెట్టడం దారుణం

మేం వచ్చాక తొలగిస్తామన్న జగదీశ్ రెడ్డి



హైదరాబాద్, ఆగస్టు 20(క్విక్ టుడే న్యూస్): కాంగ్రెస్ పాలనపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఫైర్ అయ్యారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పగటి దొంగలా దొరికిందని ఆరోపించారు. మంగళ వారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో ఆ పార్టీ విధానాలపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..17 లక్షల 13 వేల మందికి రుణ మాఫీ చేయలేదని స్వయంగా మంత్రి ఉత్తమ్ ఒప్పుకున్నారు. రూ.31 వేల కోట్లు పూర్తిగా చేయటానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.ఇది ఏ తేదీలోపు చేస్తారో స్పష్టంగా హామీ ఇవ్వాలన్నారు. సీఎం రుణ మాఫీ పూర్తయిందని డ్యాన్సులు చేస్తు న్నారు. మంత్రులు మరోలా మాట్లాడుతున్నారని విమర్శించారు. సీఎం చెప్పింది అబద్ధమని ఉత్తమ్ మాట లతో అర్ధమవుతున్నది. ఇప్పుడు రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి ముఖ్యమంత్రి పదవికి

మిగతా 2లో..

# రాజీవ్ విగ్రహం.. రాజకీయ దుమారం

సచివాలయం ముందు ఏర్పాటుకు నిర్ణయం

అధికారంలోకి వచ్చిన తొలిరోజే ఎత్తేస్తాం : కేటీఆర్

పెట్టి తీరుతాం.. టచ్ చేస్తే అంతేనంటూ సీఎం రేవంత్ హెచ్చరిక

రాజీవ్ జయంతి వేడుకల్లో బిఆర్‌ఎస్‌పై ఘాటు విమర్శలు



**హైదరాబాద్, ఆగస్టు 20 (క్విక్ టుడే న్యూస్):** ప్రస్తుతం తెలంగాణలో విగ్రహాల వార్ నడుస్తోంది. విగ్రహాలకు సంబంధించి అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ మధ్య పెద్ద యుద్ధమే నడుస్తోంది. సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలన్న అధికార కాంగ్రెస్ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయంలో విపక్ష బిఆర్ఎస్ గట్టిగానే విమర్శలు చేస్తోంది. సమస్యలను పక్కదారి పట్టించే డ్రామాలంటూ బిజెపి మరోవైపు ఎదురుదాడికి తెగించింది. తాము అధికారంలెకి వస్తే సెక్రటేరియట్ ముందు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఘాటు వ్యాఖ్యలు పెనుదుమా రాన్ని రేపుతున్నాయి. కేటీఆర్ కామెంట్స్‌పై రేవంత్‌రెడ్డి తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ జాగ్రత్త అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సోమాజీగూడలో రాజీవ్ విగ్రహానికి సీఎం నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. కేటీఆర్‌పై విరుచుకుపడ్డారు. ఎవడికైనా చేతనైతే రాజీవ్ గాంధీ విగ్రహం ముట్టుకోండి. రాజీవ్ విగ్రహాన్ని ముడితే చెప్పు తెగే దాకా కొడుతాం. రాజీవ్ విగ్రహం ఎవరు ముడుతారో, ఎప్పుడు ముడుతారో చెపితే మా జగ్గారెడ్డిని పంపిస్తాం. తాగుబోతులు, దొంగల విగ్రహాలకు సచివాలయం ముందు స్థానం లేదు. తొందరలోనే రాజీవ్ విగ్రహాన్ని ఆవిష్కరించు కుందాం. పండగ వాతావరణంలో రాజీవ్ విగ్రహాన్ని ఏర్పాటు

మిగతా 2లో..

## రుణమాఫీపై ప్రభుత్వం దోబూచులాట

రేపు రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలకు బీఆర్ఎస్ పిలుపు

మండల, నియోజకవర్గ కేంద్రాల్లో ఆందోళనలు

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు



**హైదరాబాద్, ఆగస్టు 20 (క్విక్ టుడే న్యూస్):** రుణమాఫీకి సంబంధించి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 22వ తేదీన అన్ని మండల కేంద్రాలు,నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ ధర్నా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు ధర్నాలు చేపట్టాలని బిఆర్ఎస్ శ్రేణులకు కెటిఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రైతన్నలు కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ ప్రయోజనం పొందకపోవడంతో ఆందోళన చేస్తున్నారని అన్నారు. ఒకవైపు రాష్ట్ర

## వ్యవసాయ సలహాదారుగా పోచారం శ్రీనివాస్ రెడ్డి

డెయిరీ డెవలప్‌మెంట్ కో-ఆపరేటివ్ ఛైర్మన్‌గా గుత్తా అమిత్



**హైదరాబాద్, ఆగస్టు 20 (క్విక్ టుడే న్యూస్):** బీఆర్ఎస్‌కు గుడ్ బై కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ఒక్కొక్కరికి ప్రాధాన్యత కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే పార్టీ

మిగతా 2లో..

## ఎఫ్ఐఆర్ ఎందుకంత ఆలస్యం?

కోల్‌కతా హత్యాచార ఘటనపై బెంగాల్ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

పని ప్రదేశాల్లో భద్రతపై సీజేఐ ఆందోళన

ఆందోళనకారులపై బలప్రయోగం సరికాదు

విచారణకు సంబంధించి స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశం



**న్యూఢిల్లీ, ఆగస్ట్20:** కోల్‌కతాలోని ప్రభుత్వ ఆర్‌జి కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో మహిళా వైద్యురాలిపై అత్యాచారం,హత్య కేసుపై సుప్రీం కోర్టు విచారణ ప్రారంభించింది. సూమోటోగా తీసుకున్న కేసును విచారించిన సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళలు పని ప్రదేశాల్లోనే భద్రత లేకపోయే వారికి సమానత్వం ఎక్కడ వస్తుందని ప్రశ్నించారు. విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ మాట్లాడుతూ.. కోల్‌కతా అత్యాచారం కేసును హైకోర్టు విచారిస్తోందని తెలుసు కానీ ఈ దుర్ఘటనపై దేశవ్యాప్తంగా ఆందోళనలు

మిగతా 2లో..

## సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం

మరోమారు స్థల పరిశీలనచేసిన సీఎం రేవంత్

అలయ్‌భలయ్‌కు సీఎంను ఆహ్వానించిన దత్తన్న



**హైదరాబాద్, ఆగస్టు 20 (క్విక్ టుడే న్యూస్):** తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు సెక్రటేరియట్ ఆవరణను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. డిసెంబర్ 9న సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. గతంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయం ప్రకటించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి తెలంగాణ అధికార పీఠమైన సెక్రటేరియట్ సముచితమైన స్థానమని, అక్కడ తెలంగాణ తల్లిని సగర్వంగా, సగౌరవంగా ప్రతిష్ఠిస్తామని ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసినట్లు వెల్లడించారు. రాజీవ్ గాంధీ జయంతి వేడుకలలో మరోసారి తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు అంశాన్ని ప్రస్తావించిన ముఖ్యమంత్రి ఇందులో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు సచివాలయ ఆవరణను పరిశీలించారు. విగ్రహ ఏర్పాటు స్థలం, ఏరియా డిజైన్ ప్రణాళికలపై అధికారులతో చర్చించారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలని సూచించారు. పూర్తి ప్రణాళికలు సిద్ధం చేయాలని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సిఎం వెంట డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు ఉన్నారు. ఇదిలావుంటే సిఎం రేవంత్‌రెడ్డిని

మిగతా 2లో..



## భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్లను ఆదేశించిన ప్రభుత్వం

సమీక్షించిన మంత్రి పొంగులేటి, సీఎస్

**హైదరాబాద్, ఆగస్టు 20 (క్విక్ టుడే న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై సీఎస్ శాంతి కుమారితో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. వచ్చే ఐదు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో

మిగతా 2లో..

## కవితకు బెయిల్ వచ్చేలా కాంగ్రెస్ యత్నం

అభిషేక్ మను సింఘ్వికి అందుకే రాజ్యసభ పదవి

కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, ఆగస్టు 20 (క్విక్ టుడే న్యూస్):** లిక్కర్ కేసులో అరెస్టయి జైల్లో ఉన్న కల్వకుంట్ల కవితకు కాంగ్రెస్ పార్టీయే బెయిల్ ఇప్పించేందుకు ప్రయత్నిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వి యే కవితకు బెయిల్ ఇప్పించేందుకు కోర్టులో వాదనలు వినిపిస్తున్నారని చెప్పారు. అందుకు అనుగుణంగానే అభిషేక్ సింఘ్వికి తెలంగాణ నుండి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేయించారని తెలిపారు. ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలతో కేసీఆర్ మ్యాచ్ ఫిక్సింగ్ అయ్యారనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని ప్రశ్నించారు. కేసీఆర్ చెబితేనే కాంగ్రెస్ పార్టీలో ఎంపీ సీట్లు, ప్రభత్వంలో మంత్రి పదవులిస్తున్నారని తెలిపారు. ఈ విషయం తెలిసి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కేసీఆర్ ఫాంహౌజ్ కు క్యూ

మిగతా 2లో..

## కవిత బెయిల్‌పై 27న విచారణ

22న సమాధానం ఇస్తామన్న ఇడి



7

## బెయిల్‌పై కేజీవ్రాల్‌కు మరోసారి నిరాశ

27వరకు అరవింద్ జ్యుడిషయల్ కస్టడీ



7

## స్కూల్ చిన్నారులపై స్వీపర్ లైంగిక వేధింపులు

అట్టుడికిన మహారాష్ట్ర బద్లాపూర్ గ్రామం

రైలుపట్టాలపై బైఠాయించి ప్రజల ఆందోళన



7

quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | అమరావతి | సంపుటి : 1 సంచిక : 326 | బుధవారం 21 ఆగస్టు 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## హైకోర్టుకు చేరిన వేణుస్వామి వ్యవహారం

మహిళా కమిషన్ ఫిర్యాదులపై సవాల్

విచారణ నేటికి వాయిదా



7

# జనవరి నుంచి జన్మభూమి

### గ్రామాల బలోపేతం లక్ష్యంగా నిధులు

### స్థానిక సంస్థల అభివృద్ధి కోసం 1,452 కోట్లు విడుదల

### పంచాయతీరాజ్ సమీక్షలో చంద్రబాబు వెల్లడి



అమరావతి,ఆగస్ట్20(ఆర్ఎన్ఎ): వచ్చే జనవరి నుంచి జన్మభూమి 2.0 కార్యక్రమం నిర్వహిస్తామని సిఎం చంద్రబాబు అన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తామని సీఎం తెలిపారు.పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 990 కోట్లు, జల్ జీవన్ మిషన్ పథకానికి రాష్ట్ర వాటా రూ. 500 కోట్లు విడుదల చేస్తామని సీఎం చెప్పారు.పంచాయతీ రాజ్ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి వెలుగులు నింపుతామని అన్నారు. పంచాయతీరాజ్ శాఖను బలోపేతం చేస్తామన్నారు. ఒక ఇంటికి, ఒక గ్రామానికి, ఒక ప్రాంతానికి ఏం అవసరమో గుర్తించి.. ఆ సదుపాయాలను కల్పిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, సంబంధిత శాఖా అధికారులు పాల్గొన్నారు. ఇదిలాఉంటే.. స్థానిక సంస్థల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 1,452 కోట్ల నిధులు విడుదల చేసింది. స్థానిక సంస్థల బలోపేతమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని.. సీఎం చంద్రబాబు సూచనల మేరకు నిధులు విడుదల చేసినట్లు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. గత ప్రభుత్వం స్థానిక సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేస్తే.. తాము బలోపేతం చేస్తున్నామన్నారు. స్థానిక సంస్థల కోసం రూ. 1452 కోట్ల నిధుల విడుదల చేసింది కూటమి ప్రభుత్వం.. గత ప్రభుత్వం పక్కదారి పట్టించిన 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేస్తున్నట్టు పేర్కొంది.. గ్రామ పరిధిలోని స్థానిక సంస్థలకు రూ. 998 కోట్లు, అర్బన్ పరిధిలోని స్థానిక సంస్థలకు రూ. 454 కోట్లు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ విడుదల చేసింది. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల బలోపేతమే ప్రజా కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేశాం. గత ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తే.. మేం వాటిని బలోపేతం చేస్తున్నాం అన్నారు.. గ్రామాల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి అని మహాత్మా గాంధీ ఆశయాలను పాటించే ప్రభుత్వం మాది అన్నారు. స్థానిక సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా కూటమి ప్రభుత్వం అభివృద్ధికి బాటలు వేస్తోందన్నారు. ఈ నిధులతో గ్రామ, వార్డు స్థాయిల్లో పనులను వేగవంతం చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ నిధుల విడుదలతో స్థానిక సంస్థలకు ఆర్థికంగా వెసులుబాటు కలిగే అవకాశం కలుగుతుందని వెల్లడించారు ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్..



### ఎఫ్ఐఆర్ ఎందుకంత

## ఆలస్యం?

### కోల్‌కతా హత్యాచార ఘటనపై బెంగాల్ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

### పని ప్రదేశాల్లో భద్రతపై సీజేఐ ఆందోళన

### ఆందోళనకారులపై బలప్రయోగం సరికాదు

### విచారణకు సంబంధించి స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశం


**న్యూఢిల్లీ, ఆగస్ట్20:** కోల్‌కతాలోని ప్రభుత్వ ఆర్‌జి కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో మహిళా వైద్యురాలిపై అత్యాచారం,హత్య కేసుపై సుప్రీం కోర్టు విచారణ ప్రారంభించింది. సూమోటోగా తీసుకున్న కేసును విచారించిన సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళలు పని ప్రదేశాల్లోనే భద్రత లేకపోయే వారికి సమానత్వం ఎక్కడ వస్తుందని ప్రశ్నించారు. విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ మాట్లాడుతూ.. కోల్‌కతా అత్యాచారం కేసును హైకోర్టు విచారిస్తోందని తెలుసు కానీ ఈ దుర్ఘటనపై దేశవ్యాప్తంగా ఆందోళనలు

మిగతా 2లో..

## అమరావతికి కేంద్ర సాయం రూ.15వేల కోట్లు

ఏడీబీ, ప్రపంచ బ్యాంక్ ద్వారా ప్రతిపాదనలు

సీఎం చంద్రబాబుతో ప్రతినిధి బృందం చర్చలు



2

# జగన్ అక్రమాస్తుల కేసు విచారణ

### సెప్టెంబర్ 17కు వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్,ఆగస్ట్20(ఆర్ఎన్ఎ): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసుల విచారణ మరోసారి వాయిదా పడింది. జగన్ అక్రమాస్తుల కేసుల విచారణను వేగవంతం చేయాలన్న పిల్‌పై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. జగన్ కేసులప త్వరితగతిన విచారణ జరపాలని హరిరామ జోగయ్య పిల్ దాఖలు చేశారు. ఇప్పటికే జగన్‌తో పాటు సీబీఐకి తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ప్రజాప్రతినిధుల కేసులను త్వరితగతిన జరపాలని సుప్రీంకోర్టు ఆదేశాలున్నాయని పిటిషనర్ వాదించారు. ఈ క్రమంలో పిటిషన్లపై విచారణను సెప్టెంబర్ 17కు తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది.



మరోవైపు ఏపీ మాజీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేసు విచారణ నుంచి జస్టిస్ సంజయ్ కుమార్ తప్పుకొంటున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే.. జగన్ అక్రమాస్తుల కేసులకు సంబంధించి నమోదైన సీబీఐ కేసుల్లో తీర్పు వెలువడిన తర్వాతే ఈడీ కేసుల్లో తీర్పులు ఇవ్వాలని గతంలో తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. సీబీఐ, ఈడీ కేసులను విడివిడిగా లేదా సమాంతరంగా విచారించినా ఆ పద్ధతినే అనుసరించాలని అప్పట్లో స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పును గతేడాది మే నెలలో ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఆగస్టు 14న ఈడీ పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. అయితే.. కేసు ప్రారంభమైన వెంటనే తాను విచారణ నుంచి తప్పుకొంటున్నానని జస్టిస్ సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. వాదనలు వినిపించేందుకు ఇరుపక్షాల న్యాయవాదులు సిద్ధమవగా జస్టిస్ సంజీవ్ కుమార్ లేని ధర్మాసనం ముందు పిటిషన్‌ను లిస్ట్ చేయనున్నట్టు జస్టిస్ సంజీవ్ ఖన్నా వెల్లడించారు. సెప్టెంబరు 2 నుంచి మొదలయ్యే వారంలో సీజేఐ ఆదేశాల మేరకు మరో ధర్మాసనం ముందు లిస్ట్ చేయాలని ఆయన ఆదేశించారు.

## సింగిల్ విండో ద్వారా భవన నిర్మాణాల అనుమతులు

### అన్ని శాఖలను ఆన్‌లైన్‌లో అనుసంధానం చేసేలా చర్యలు

### అనుమతులు జారీ చేస్తున్న విధానాన్ని సమీక్ష

### అధికారులకు సూచించిన మంత్రి నారాయణ

**అమరావతి, ఆగస్ట్20(క్విక్ టుడే న్యూస్):** భవన నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకునే వారికి త్వరితగతిన అన్ని అనుమతులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. భవనాల నిర్మాణాల కోసం అనుమతులిచ్చే శాఖల అధికారులతో మంత్రి సమీక్షించారు. ఇప్పటి వరకూ ఆయా శాఖల వారీగా అనుమతులు జారీ చేస్తున్న విధానాన్ని, పర్మిషన్ కోసం తీసుకుంటున్న గడువు వివరాలను అధికారులను మంత్రి నారాయణ అడిగి తెలుసుకున్నారు అన్ని శాఖలను ఆన్‌లైన్ విధానంలో అనుసంధానం చేసేలా అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావాలన్నారు. భవన నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకునే వారు ఆయా శాఖలకు వేర్వేరుగా దరఖాస్తు చేసుకోవాల్సి వస్తుంది. దీని వల్ల ఒక్కో శాఖ నుంచి అనుమతి రావడానికి ఎక్కువ సమయం పడుతుందని, ఈ జాప్యాన్ని తగ్గించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. వన నిర్మాణాల కోసం అగ్నిమాపక శాఖ అనుమతి

మిగతా 2లో..

## తాడిపత్రిలో ఉద్రిక్తత

### మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి రాకతో ఘర్షణ

**అనంతపురం, ఆగస్ట్20(క్విక్ టుడే న్యూస్):** తాడిపత్రి పట్టణంలో ఉద్రిక్తత నెలకొంది. సార్వత్రిక ఎన్నికల జరిగి మూడు నెలలు గడిచినా తాడిపత్రిలో అసాధారణ పరిస్థితులు కనిపిస్తాయి. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎంట్రీతో వాతావరణం వేడెక్కింది. కేతిరెడ్డి పెద్దారెడ్డి వర్సెస్ జెసి ప్రభాకర్ రెడ్డి అనే తీరుగా తాడిపత్రి రాజకీయాలు ఉంటాయని తెలిసిందే. మంగళవారం సాయంత్రం కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి రావడంతో, వైసీపీ నేత గన్ చూపించి కవ్వింపు చర్యలకు దిగడంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కేతిరెడ్డి పెద్దారెడ్డి

మిగతా 2లో..

## ఏపీలో హెచ్‌సీఎల్ భారీ విస్తరణ



### మరో 15 వేల ఉద్యోగాలకు అవకాశం

### మంత్రి లోకేశ్‌తో ప్రతినిధుల భేటీ

అమరావతి,ఆగస్ట్20(ఆర్ఎన్ఎ): ఏపీలో తన కార్యకలాపాలను భారీగా విస్తరించేందుకు హెచ్‌సీఎల్ సన్నాహాలు చేస్తోంది. ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయిన హెచ్‌సీఎల్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ శివశంకర్, అసోసియేట్ వైఎస్ ప్రెసిడెంట్

మిగతా 2లో..

## కవిత బెయిల్‌పై 27న విచారణ

22న సమాధానం ఇస్తామన్న ఇడి



7

## బెయిల్‌పై కేజీవ్రాల్‌కు మరోసారి నిరాశ

27వరకు అరవింద్ జ్యుడిషయల్ కస్టడీ



7

## స్కూల్ చిన్నారులపై స్వీపర్ లైంగిక వేధింపులు

అట్టుడికిన మహారాష్ట్ర బద్లాపూర్ గ్రామం

రైలుపట్టాలపై బైఠాయించి ప్రజల ఆందోళన



7

మొదటి పేజీ తరువాయి..

## ఎఫ్ఐఆర్ ఎందుకంత ఆలస్యం?

జరుగుతున్నాయి. ఓ వైద్యుల భద్రతకు సంబంధించిన అంశం కావడంతో సూమోటోగా తీసుకొని విచారిస్తున్నాం అని అన్నారు. ఈ కేసులో ఎఫ్ఐఆర్ కూడా ఆలస్యంగా దాఖలయ్యింది. ఆ ఎఫ్ఐఆర్‌లో హత్య ప్రస్తావన ఉందా?. కేసును ఆత్మహత్యగా చెబుతున్నప్పుడు ప్రిన్సిపాల్ ఏమి చేస్తున్నారనేది అతిపెద్ద ప్రశ్న' అని చీఫ్ జస్టిస్ అడిగారు. దీనిపై విచారణ చేస్తున్న కేంద్ర దర్యాప్తు సంస్థ తన విచారణకు సంబంధించిన స్టేటస్ రిపోర్టును కోర్టు ముందు ఉంచాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దర్యాప్తు స్థితిని కూడా తెలియజేయాలని సూచించింది. అనంతరం కేసు విచారణమను గురువారానికి వాయిదా వేశారు. శాంతియుతంగా నిరసన తెలిపే వ్యక్తులపై బలప్రయోగం చేయొద్దని ఉత్తర్వులు జారీ చేస్తామని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. మీడియాలో విమర్శించే వ్యక్తులపై కూడా చర్యలు తీసుకోవద్దని సూచించారు. బాధితురాలి కుటుంబానికి రాత్రి 8.30 గంటలకు మృతదేహం అప్పగించారని తర్వాత 11.45 గంటలకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, అది కూడా తండ్రి ఫిర్యాదుపైనేనని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఈ సమయంలో ఏం జరిగిందని సీజేఐ ప్రశ్నించారు. అంతేకాకుండా ఓ గుంపు వచ్చి మెడికల్ కాలేజీని ధ్వంసం చేస్తే పోలీసులు ఏం చేశారని నిలదీశారు. నేరం జరిగిన ప్రాంతానికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. ఈ సందర్భంగా సొలిసిటర్ జనరల్ మాట్లాడుతూ సమాచారం లేకుండా 10 వేల మంది గుమిగూడినట్టు చెప్పుకొచ్చారు. అసలు ఏంజరిగిందో గురువారం నివేదిక ఇవ్వాలని బెంగాల్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. దేశవ్యాప్తంగా ఆసుపత్రుల్లో, ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులలో యువ వైద్యుల దుస్థితి గురించి మాట్లాడారు. వాళ్ల పరిస్థితి ఏం బాగాలేదని అన్నారు. వారంతా ఇంటర్న్‌లు, రెసిడెంట్ డాక్టర్లు అన్నింటికంటే ముఖ్యంగా మహిళా డాక్టర్లు అని తెలుసున్నారు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్. యువ వైద్యుల్లో చాలా మంది 36 గంటల పాటు పని చేస్తున్నారని తెలుస్తోంది. అక్కడ కూడా సరైన వసతులు భద్రత లేదనేది సమాచారం. సురక్షితమైన పని పరిస్థితులు కల్పించేందుకు చేపట్టాల్సిన చర్యల కోసం జాతీయ ప్రోటోకాల్ డెవలప్ చేయాల్సి ఉంది. పని ప్రదేశాల్లో మహిళలకు రక్షణ లేకుండా వారు ఉద్యోగాలకు వెళ్లలేని దుస్థితి ఉదంటే మనం వారి సమానత్వాన్ని నిరాకరిస్తున్నామని అన్నారు. ఇది చాలా తీవ్రమైన విషయమన్నారు చీఫ్ జస్టిస్. వీటన్నింటిపై నేషనల్ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలి చూస్తున్నాం. సీనియర్ మరియు జూనియర్ వైద్యుల భద్రత కోసం దేశవ్యాప్తంగా అనుసరించాల్సిన విధివిధానాలను ఈ టాస్క్‌ఫోర్స్ సూచిస్తుంది. అన్నారు. దయచేసి విధులకు రండి... దేశ ప్రజల తరపున వైద్యులను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి విజ్ఞప్తి చేశారు. 'మీ భద్రతపై దేశం మొత్తం ఆందోళన చెందుతోంది. దేశవ్యాప్తంగా ఉన్న వైద్యులకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాం. మమ్మల్ని నమ్మండి. రోగులు నష్టపోతున్నారు. కచ్చితంగా మీ సమస్యకు పరిష్కారం లభిస్తుంది. సేవలు రద్దు చేయడం సరికాదు. మీరు విధుల్లోకి రండి' అని సీజేఐ విజ్ఞప్తి చేస్తున్నారు.

## రాజీవ్ విగ్రహం.. రాజకీయ దుమారం



చేసుకుందాం. రాజీవ్ విగ్రహాన్ని పెడతామంటే తొలగిస్తామని కొందరు సన్నాసులు అంటున్నారు. అధికారం పోయినా బలుపు తగ్గలేదు. బలుపును తగ్గించే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకుంటారు. వాళ్ల అయ్య విగ్రహం పెట్టుకోవాలని కేటీఆర్ అనుకుం టున్నాడు. వాళ్ల అయ్య పోయేదెప్పుడు? విగ్రహాన్ని పెట్టేదెప్పుడు. ఉద్యమం ముసుగులో తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకొన్నారు. తాగుబోతు సన్నాసి విగ్రహం సెక్రటేరియట్ ముందు పెడుతారా?. తెలంగాణను దోచుకున్న దొంగ విగ్రహం పెట్టాలా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. పొద్దున లేస్తే తాగేవాడి విగ్రహాన్ని సెక్రటేరియట్ ముందు పెడుతారా? నీ అయ్య విగ్రహం కోసం రాజీవ్ విగ్రహాన్ని తొలగించాలని అంటావా?. అధికారంలోకి వస్తే అని మాట్లాడుతున్నాడు... బిడ్డా.. మీకు అధికారం ఇక కలనే.. ఇక మీరు చింతమడకకే పరిమితం. పదేళ్లు తెలంగాణ తల్లి విగ్రహం పెట్టని వాళ్లు ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహం గురించి మాట్లాడుతున్నారు. డిసెంబర్ 9న సచివాలయం లోపల తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసే బాధ్యత మాది. మా చిత్తశుద్ధిని ఏ సన్నాసి శంకించనవసరం లేదు. విచక్షణ కోల్పోయి అర్థంపర్థం లేని మాటలు మాట్లాడితే తెలంగాణ సమాజం మిమ్మల్ని సామాజిక బహిష్కరణ చేస్తుంది. కలలో కూడా నీకు అధికారం రాదు. పది సంవత్సరాల్లో తెలంగాణ తల్లి విగ్రహం గుర్తు రాలేదా? బీఆర్ఎస్ నాయకులు ఇష్టమున్నట్టు మాట్లాడితే సామాజిక బహిష్కరణ చేస్తాం. డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం పెడతాం అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో విప్లవాత్మక మార్పులకు మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ శ్రీకారం చుట్టారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. పంచాయతీ రాజ్ వ్యవస్థలు ఆయన హయాంలోనే బలోపేతం అయ్యాయని తెలిపారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. పంజాగుట్టలోని రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా భారాస నేతలపై సీఎం మండిపడ్డారు. అధికారం పోయినా.. వారికి అహంకారం తగ్గలేదని విమర్శించారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని అంటున్నారని.. అనవసర ఆరోపణలు చేస్తే భారాస నేతలను తెలంగాణ సమాజం బహిష్కరిస్తుందని హెచ్చరించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని రాష్ట్రంలో ప్రారంభిస్తామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను యంగ్ ఇండియా రెసిడెన్షియల్ అకాడమీలుగా మారుస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వి.హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ధ్వజమెత్తారు. తాము అధికారంలోకి వచ్చిన తొలిరోజే బాబాసాహెబ్ అంబేడ్కర్ సచివాలయం పరిసరాల్లోని చెత్తను తొలగిస్తా మని విమర్శించారు. నా మాటలు గుర్తుపెట్టుకో చీప్ మినిస్టర్ అని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. నీలాంటి ఢిల్లీ గులాములు తెలంగాణ ఆత్మగౌరవాన్ని, తెలంగాణ ఖ్యాతిని అర్థం చేసుకోలేరని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. చిన్న పిల్లల ముందు చెత్త మాటలు మాట్లాడిన రేవంత్ రెడ్డి నైజం, వ్యక్తిత్వం ఆయన పెంపకాన్ని సూచిస్తుందని అన్నారు. మానసిక రుగ్మత నుంచి రేవంత్ రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని పరిస్థితులు ఎలా ఉన్నాయో వివరించేందుకు ఇవే తార్కాణాలు అని ట్విట్టర్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రెండు ఫొటోలను కూడా ఆయన షేర్ చేశారు. నిజామాబాద్‌లో పోలీసుల వేధింపులతో విసుగుచెందిన ఓ స్వీట్ షాపు యజమాని తన దుకాణాన్ని మూసివేస్తూ ఒక బ్యానర్ పెట్టారని తెలిపారు. ఒకవైపు ఇలా నిజామాబాద్‌లో చిన్న వ్యాపారులను వేధించడంలో బిజీగా ఉంటే.. మరోవైపు వరంగల్‌లోని రద్దీ రహదారిపై నిర్వహించిన కాంగ్రెస్ మంత్రి కొండా సురేఖ పుట్టిన రోజు వేడుకల్లో ఏసీపీ పాల్గొన్నారని వెల్లడించారు. ఈ వేడుకల్లో క్రాకర్స్ కాల్చడం వల్ల అమాయకులు గాయపడ్డారని మండిపడ్డారు.

## రైతురుణ మాఫీపై దొంగ లెక్కలు

రాజీనామా చేస్తావా? చెంపలు వేసుకుంటావా? అని సూటిగా ప్రశ్నించారు. ప్రతిపక్షంగా ఇంకా మేము పని మొదలు పెట్టలేదు. ముందు ముందు మా తడఖా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. ల్గ÷తులు ఆందోళన చేస్తే భయపెట్టిస్తారు. పోలీస్ స్టేషన్‌లో పెడతారు. మీరు ఎన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్ మాత్రం రైతులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలన్న మా డిమాండ్ పై సీఎం రేవంత్ తెలివి లేకుండా మాట్లాడుతున్నారు. తెలంగాణ సోయి, ఆత్మ లేని వ్యక్తులు సచివాలయంలో ఉండటం ఖర్మ అని ప్రజలు అనుకుంటున్నారు. ఖచ్చితంగా మేము అధికారం లోకి రాగానే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామన్నారు. రాజీవ్ విగ్రహాన్ని గాంధీ భవన్‌లో లేదంటే రేవంత్ తన ఇంట్లోనో పెట్టుకోవాలని సూచించారు. సీఎం పదవిలో ఉండి తెలంగాణ తల్లిపై చిల్లర మాటలు మాట్లాడుతున్నాడు. రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధమని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ నోటి నుంచి ఒక్కసారైనా తెలంగాణ పదం ఉచ్ఛరించారా? ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు తెలంగాణకు ఏమి ఇచ్చారని నిలదీశారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం ముందు పెట్టాలని ప్రొఫెసర్ హరగోపాల్ రాహుల్ గాంధీకి లేఖ రాశారు. తెలంగాణ తల్లి విగ్రహంపై కోదండ రామ్ స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యేలు పైళ్లా శేఖర్ రెడ్డి, గాదరి కిశోర్ కుమార్, బీఆర్ఎస్ నేత మన్నె గోవర్ధన్ రెడ్డి, ఒంటెద్దు నరసింహా రెడ్డి ఉన్నారు.

## కవితకు బెయిల్ వచ్చేలా కాంగ్రెస్ యత్నం

కడుతున్నారని వ్యాఖ్యనించారు. మంగళవారం నాడు మహేశ్వరం నియోజకవర్గంలోని రావిరాల గ్రామంలో నిర్వహించిన సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాల్లో బండి సంజయ్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్ర మంత్రి.. రావిరాల సూర్యగిరి ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని.. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని తెలిపారు. ఇదే సమయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై తనదైన శైలిలో కామెంట్స్ చేశారు కేంద్ర మంత్రి బండి సంజయ్. పదేపదే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం చేసుకోబోతున్నారంటూ దుష్ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు బండారం బయటపడిందన్నారు. కాంగ్రెస్ నేతలే కేసీఆర్‌తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీయే లిక్కర్ కేసులో కవితకు బెయిల్ ఇప్పించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ కవిత బెయిల్ కోసం కోర్టులో వాదిస్తున్నారని కేంద్ర మంత్రి చెప్పారు. అభిషేక్ సింఘ్వీ పెద్ద న్యాయవాది, అనుభవజ్ఞుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు. ఆయన తెలంగాణ నుండి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థి అవుతున్నాడంటే తెలంగాణ ప్రయోజనాల కోసం కోర్టులో, పార్లమెంట్‌లో గట్టిగా వాదిస్తారని అనుకున్నా. కానీ తీరా చూస్తే.. లిక్కర్ కేసులో అరెస్టై జైల్లో ఉన్న కల్వకుంట్ల కవితకు బెయిల్ ఇవ్వాలని వాదిస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ అయ్యాయనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? దీనిపై కాంగ్రెస్ పార్టీ నేతలు సమాధానం చెప్పాలి. ఇన్నాళ్ళు కేసీఆర్ కుటుంబ అవినీతిని బట్టబయలు చేస్తాం.. జైలుకు పంపిస్తామని బీరాలు పలికిన కాంగ్రెస్ నేతలు ఆ కుటుంబాన్ని ఎందుకు జైలుకు పంపలేదు? ఎందుకంటే కాంగ్రెస్‌తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నాయి కాబట్టి. అందుకే కాళేశ్వరం, డ్రగ్స్, మియాపూర్ భూములు, ఫోన్ ట్యాపింగ్ కేసులన్నీ అటకెక్కించారు. రెండు పార్టీలు ఒక్కటే. బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు కల్ల. బీఆర్ఎస్ అవినీతి, కుటుంబ పార్టీ. ఆ పార్టీతో పొత్తు ఉండదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అవినీతి, కుటుంబ పార్టీలే. కాంగ్రెస్‌లోనే బీఆర్ఎస్ విలీనం తథ్యం.' అని బండి సంజయ్ అన్నారు. అవినీతి కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే పార్టీ బీజేపీ మాత్రమేనని బండి సంజయ్ అన్నారు. ఈ కారణంగానే బీజేపీని దెబ్బతీసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పనిచేస్తున్నాయని ఆయన ఆరోపించారు. తాము 6 గ్యారంటీలు, రుణమాఫీపై నిలదీస్తుంటే.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజీవ్ గాంధీ విగ్రహం పేరుతో లొల్లి చేస్తూ చర్చను పక్కదారి పట్టిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని.. సరైన సమయంలో సరైన గుణ పాఠం చెబుతారన్నారు. బీజేపీనే కవితకు బెయిల్ ఇప్పిస్తోందని చెప్పడం దుర్మార్గం అన్నారు. బెయిల్‌కు, బీజేపీకి ఏం సంబంధం అని ప్రశ్నించారు. కాంగ్రెస్ మాదిరిగా కోర్టులో కవిత బెయిల్ కోసం వాదిస్తున్నామా? అని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. బెయిల్ ఇచ్చేది కోర్టులు అని.. సుప్రీంకోర్టును ధిక్కరించేలా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఏమాత్రం సరికాదని వార్నింగ్ ఇచ్చారు. ఇదే సమయంలో బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల అంశంపై స్పందించారు కేంద్ర మంత్రి బండి సంజయ్. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే స్పందించిందన్నారు. హిందూ సమాజం జాగృతం కావాలని, జరుగుతున్న పరిణామాలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. హిందూ సమాజం అంతా సంఘటితం కావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు

## సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం

ఆయన నివాసంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ భేటీ అయ్యారు. అక్టోబర్‌లో నిర్వహించే అలయ్‌భలయ్ కార్యక్రమానికి రావాలని కోరారు. దత్తాత్రేయతో పాటు ఆయన కూతురు కూడా ఉన్నారు. దసరా మరునాడు అలయ్‌భలయ్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

## భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

జనజీవనానికి ఎలాంటి ఇబ్బంది ఆటంకాలు వచ్చే ఐదు రోజుల్లో వర్షాలను దృష్టిలో పెట్టుకుని స్థానిక పరిస్థితులను బట్టి విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించే నిర్ణయాన్ని కలెక్టర్లు తీసుకోవాలి. గత రాత్రి నుంచి గ్రేటర్ హైదరాబాద్, నిజామాబాద్ తదితర జిల్లాల్లో భారీ వర్షాలు కురిసినా వీలైనంత మేరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీస్కోవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితిని గురించి మంత్రి కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ÷రిలితట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

## వ్యవసాయ సలహాదారుగా పోచారం శ్రీనివాస్ రెడ్డి

కండువా కప్పుకున్న నేతలకు పదవులు ఇవ్వగా.. తాజాగా ఒక యంగ్ లీడర్‌కు, మరో సీనియర్ నేతకు కీలక పదవులు ఇస్తూ రేవంత్ సర్కార్ జీవోలు ఇవ్వడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుగా పోచారం శ్రీనివాస్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డికి కేబినెట్ హోదా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. డెయిరీ డెవలప్‌మెంట్ కో-ఆపరేటివ్ చైర్మన్‌గా గుత్తా అమిత్ రెడ్డిని నియమించారు.

## అమరావతికి కేంద్ర సాయం రూ.15వేల కోట్లు

### ఏడీబీ, ప్రపంచ బ్యాంక్ ద్వారా ప్రతిపాదనలు

### సీఎం చంద్రబాబుతో ప్రతినిధి బృందం చర్చలు

**అమరావతి, ఆగస్ట్20 (క్విక్ టుడే న్యూస్):** ఏపీ రాజధాని అమరావతికి రూ.15వేల కోట్లు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రతిపాదించింది. ప్రపంచ బ్యాంకు సహకారంతో ఈ నిధులు సమకూర్చేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మంగళవారం.. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రపంచ బ్యాంకు, ఏడీబీ ప్రతినిధుల బృందం సమావేశమైంది. అమరావతి నిర్మాణానికి ప్రపంచబ్యాంకు, ఏడీబీ రుణం సమకూర్చనుంది. రెండు బ్యాంకుల ప్రతినిధులు ఈనెల 27 వరకు అమరావతిలో పర్యటించ నున్నారు. పురపాలకశాఖ మంత్రి నారాయణతో పాటు ఆర్థికశాఖ ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. అమరావతి అభివృద్ధి, ఆర్థిక సాయానికి సంబంధించిన అంశాలపై సీఎంతో చర్చించినట్లు తెలుస్తోంది. అమరావతి నిర్మాణానికి రూ. 15 వేల కోట్లు నిధులు అందిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదన నేపథ్యంలో ఈ చర్చలు జరిగాయి. ప్రాథమికంగా అమరావతిలో చేపట్టాల్సిన పనులు, దశలవారీగా నిధుల విడుదలపై సీఎంతో ప్రపంచ బ్యాంక్, ఏడీబీ ప్రతినిధులు చర్చలు జరిపారు. అమరావతి ప్రాజెక్టులో పనుల పురోగతి, క్షేత్ర స్థాయి పర్యటనలు, భూ సమీకరణ, మౌళిక సదుపాయాలు, పెట్టుబడుల అంశాలపై చర్చించారు. రాజధాని పరిధిలో ప్రభుత్వ ప్రాధాన్యత ప్రాజెక్టులు, విధాన నిర్ణయాలను ప్రపంచ బ్యాంక్, ఏడీబీ ప్రతినిధులకు సీఎం చంద్రబాబు వివరించనున్నారు. సీఆర్డీఏ పరిధిలో క్షేత్ర స్థాయిలో ప్రపంచ బ్యాంక్, ఏడీబీ ప్రతినిధులు పర్యటించారు. ఈ నెల 27వ తేదీ వరకు ఏపీలో ప్రపంచ బ్యాంక్, ఏడీబీ ప్రతినిధులు పర్యటించనున్నారు.

## సింగిల్ విండో ద్వారా భవన నిర్మాణాల అనుమతులు

ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దీని కోసం ప్రస్తుతం పరిశ్రమలకు ఇస్తున్న ఆన్ లైన్ అనుమతుల అప్లికేషన్ ను వెబ్ సైట్ కు అనుసంధానం చేస్తే సరిపోతుందని మంత్రి నారాయణ సూచించారు. ఇక గనుల శాఖ కూడా పెద్దపెద్ద భవనాల విషయంలో అనుమతులు జారీ చేయాల్సి ఉంటుంది. భవన నిర్మాణాల కోసం భారీ గుంతల తవ్వకాల కోసం గనుల శాఖ అనుమతి తప్పనిసరి. దీనికి సంబంధించి సీనరేజి ఫీజు చెల్లించాలి. పరిశ్రమలకు అనుమతుల విషయంలో ప్రస్తుతం ఇదే రకమైన విధానాన్ని పాటిస్తున్నారు. ఈ విధానాన్నే భవన నిర్మాణాల అనుమతులకు అనుసంధించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మరోవైపు భవన నిర్మాణం సమయంలోనే ఎంతమేర ఇసుక అవసరం అవుతుందనే వివరాలు ఇవ్వాలని గనుల శాఖ అధికారులు కోరారు. దీనికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య శాఖ చీఫ్ ఇంజినీర్ గోపాల కృష్ణా రెడ్డికి మంత్రి నారాయణ సూచించారు. ల్యాండ్ కన్వర్షన్ కు సంబంధించి కూడా రెవెన్యూ అధికారులు ఇచ్చే అనుమతులు సులభతరం చేయాలని నిర్ణయించారు. దీంట్లో భాగంగా ఇప్పటికే పరిశ్రమల శాఖకు ఇస్తున్న విధానాన్ని ఏకీకృతం చేయాలని నిర్నయించారు. ఆయా శాఖల సమన్వయంతో సింగిల్ విండో ద్వారా అనుమతులు జారీ చేసేలా వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని మంత్రి నారాయణ అధికారులకు సూచించారు. గత ప్రభుత్వ హయాంలో వందల కోట్ల అక్రమాలు చోటుచేసుకున్న టీడీఆర్ బాండ్ల జారీపై ప్రభుత్వం దృష్టి పెట్టినట్లు మంత్రి నారాయణ తెలిపారు. భవిష్యత్తులో బాండ్ల జారీలో అక్రమాలు జరగకుండా ఉండేలా పగడ్బందీ చర్యలు తీసుకుంటుందన్నారు. దీని కోసం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని నిర్ణయించింది. ఇప్పటికే ఈ అంశంపై ఓసారి రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తో చర్చించిన మంత్రి నారాయణ.. మంగళవారం జరిగిన సమావేశంలో ఈ అంశంపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. వాస్తవంగా భూమి కోల్పోతున్న సర్వే నెంబర్ కు బదులు దొంగ సర్వే నెంబర్లు వేసి బాండ్ల కోసం దరఖాస్తు చేస్తున్నారనే విషయం సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. రిజిస్ట్రేషన్ శాఖలో ఇంటి నెంబర్ ల డేటా లేకపోవడంతో సర్వే నెంబర్లు, అక్కడ ప్రాంతం ఆధారంగా భూముల ధర నిర్ధారిస్తున్నారు.

## తాడిపత్రిలో ఉద్రిక్తత

తనకు కావాల్సిన కొన్ని పత్రాల కోసం తన ఇంటికి చేరుకున్నారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వచ్చినట్లు తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటికి చేరుకున్నారు. ఈ క్రమంలోనే టీడీపీ నేతలు, వైసీపీ నేతలు పరస్పరం దాడులు చేసుకున్నారు. దీంతో కేతిరెడ్డి పెద్దారెడ్డి అనుచరుడు కందిగోపుల మురళి ఇంటికి కొంతమంది టీడీపీ కార్యకర్తలు వెళ్లారు. టీడీపీ శ్రేణులను కవ్వించేలా జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటి వద్ద గన్ చూపించి హల్ చల్ చేసి, తొడ కొట్టడంతో పరిస్థితి అదుపుతప్పినట్లు సమాచారం. టీడీపీ, వైసీపీ వర్గీయులు పరస్పరం దాడులు చేసుకున్నారు. ఈ దాడుల్లో కేతిరెడ్డి పెద్దారెడ్డి అంచుడు కంది గోపుల మురళి ఇంట్లో ఫర్నిచర్ ధ్వంసమైంది. కంది గోపుల మురళి వాహనాలను సైతం కొందరు ధ్వంసం చేశారు. బొలెరో వాహనాలను ఇంటి ముందున్న స్కూటీలను ధ్వంసం చేశారు. ఒక్కసారిగా ఇరువర్గాల నేతలు కూడా రోడ్డు మీదకు రావడంతో అసలు తాడిపత్రిలో ఏం జరుగుతుందో అనే హైటెన్షన్ నెలకొంది. దీంతో హుటాహుటిన రంగంలోకి దిగిన పోలీసులు ఇరువర్గాలను చదరగొట్టే ప్రయత్నం చేసినప్పటికీ రాళ్లు రువ్వుకున్నారు. పెద్దిరెడ్డి తాడిపత్రికి వచ్చాక ఆయన అనుచరుడు, వైసీపీ నేత కందిగోపుల మురళి కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. ఎవడొస్తారో రండిరా, చూసుకుందాం అంటూ గన్‌తో రోడ్డు మీద హల్‌చల్ చేశారని టీడీపీ శ్రేణులు ఆరోపించాయి. అందుకు బదులుగా టీడీపీ శ్రేణులు తగ్గేదేలే అన్నట్లుగా వైసీపీ నేత ఇంటిని ముట్టడించే ప్రయత్నం చేశారు.

## ఏపీలో హెచ్‌సీఎల్ భారీ విస్తరణ

శివప్రసాద్‌లు మరో 15వేల ఉద్యోగాల కల్పనకు సుముఖత వ్యక్తం చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏపీలో కార్యకలాపాలు ప్రారంభించిన హెచ్‌సీఎల్ సంస్థలో 4,500 మందికి ఉద్యోగాలు లభించాయి. విస్తరణ ద్వారా రాష్ట్రంలో మరో 5,500 మందికి ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు సంస్థ ప్రతినిధులు మంత్రికి వివరించారు. ఫేజ్ -2లో భాగంగా నూతన కార్యాలయం నిర్మాణం చేపట్టి మరో 10వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. ఐటీలో ప్రస్తుతం అంతర్జాతీయంగా చోటుచేసుకున్న ట్రెండ్స్‌కు అనుగుణంగా అధునాతన సాంకేతిక సేవలను అందుబాటులోకి తేవడం ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టబోతున్న స్కిల్ సెన్సస్, సిల్క్ డెవలప్‌మెంట్‌లో తాము కూడా భాగస్వామ్యం వహిస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో 20లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. విస్తరణకు కావాల్సిన కొన్ని అనుమతులు, గత ప్రభుత్వం నిలిపివేసిన రాయితీలు విడుదల చేయాల్సిందిగా హెచ్‌సీఎల్ ప్రతినిధులు మంత్రి లోకేశ్ ని కోరారు. ఇదిలావుంటే ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం యువత ఉపాధి అవకాశాలపై దృష్టి సారించింది. వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను క్రమంగా భర్తీ చేస్తోంది. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కల్పన కోసం కంపెనీలతో చర్చలు జరుపుతోంది. ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ వివిధ కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు. రాష్ట్రంలో కంపెనీలు నెలకొల్పి, స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాల గురించి మాట్లాడుతున్నారు. ఆ క్రమంలో హెచ్‌సీఎల్ కంపెనీ ముందుకొచ్చింది. భారీ విస్తరణకు ప్రణాళికలు రచించింది. గతంలో 4500 మందికి ఉపాధి అవకాశాలు కల్పించారు. ఈ సారి 10 వేల మందికి ఉద్యోగం ఇస్తామని చెబుతోంది. మొత్తం 15 వేల మందికి ఉపాధి కల్పిస్తామని హెచ్‌సీఎల్ కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సహకారం అందజేయాలని హెచ్‌సీఎల్ కంపెనీ ప్రతినిధులు కోరగా.. అందుకు మంత్రి నారా లోకేశ్ సానుకూలంగా స్పందించారని తెలుస్తోంది

## కెసిఆర్ ట్యూనింగ్.. కిషన్ రెడ్డి మ్యూజిక్

**రుణమాఫీపై విపక్షాల మాటలు నమ్మకండి**

**మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన**



**సిద్ధిపేట, ఆగస్టు 20 (క్విక్ టుడే న్యూస్):** కేసీఆర్ ట్యూనింగ్ చేస్తే.. కిషన్ రెడ్డి మ్యూజిక్ ఇస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 2018 డిసెంబర్ 12 నుండి 2023 డిసెంబర్ 9 లోపు రూ.2 లక్షలు రుణాలు పొందిన రైతులందరికి రుణమాఫీ జరుగుతుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రతి పక్షాల తప్పుడు ప్రచారంతో రైతులు కంగారు పడొద్దన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విదంగా తెలంగాణాలో 2లక్షల రుణమాఫి ఒకేసారి చేసిన ఘనత మాదే అన్నారు. పదేళ్లలో బీజేపీ, బీఆర్ఎస్ అధికారంలో ఉండి రైతులకు ఏమిచేశారని ఆందోళన చేస్తున్నారని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు కలిసి ఓట్లు బదలాయింపు చేసుకున్న 8 సీట్లు దాటలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేస్తున్నాం. మిగిలినవి పూర్తి చేసే పనిలో ఉన్నామన్నారు.

## హరీష్ రావు రాజీనామా చేయాల్సిందే

**రుణమాఫీ చేసినందున సవాల్‌కు నిలబడాలి**

**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి సవాల్**



**సిద్ధిపేట, ఆగస్టు 20 (క్విక్ టుడే న్యూస్):** ఎమ్మెల్యే హరీష్ రావుకి మైనంపల్లి హనుమంతరావు సవాల్ విసిరారు. రుణమాఫీ చేసినందుకు హరీష్‌రావు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉప ఎన్నికల్లో ఇద్దరం నిలబడదామని, మళ్లీ హరీష్ రావు గెలిస్తే నేను ఎన్నికల్లో పోటీ చేయనని ఆయన అన్నారు. సిద్ధిపేటలో రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీకి రావాలి మైనంపల్లి హనుమంత రావు డిమాండ్ చేశారు. సిద్ధిపేటలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య పోటాపోటీ వాతావరణం నెలకొంది. బీఆరెస్ రుణమాఫీ సమస్యపై సమావేశం నిర్వహించగా, కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ సంబర సభను నిర్వహించింది. కాంగ్రెస్ సభకు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్లుగా ఆగస్టు 15తేదీ నాటికి రుణమాఫీ చేశారని, హరీష్ రావు చేసిన సవాల్ మేరకు ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సిద్ధిపేట ఉప ఎన్నికల్లో ఇద్దరం పోటీ చేద్దామని, మళ్లీ హరీష్ రావు గెలిస్తే నేను భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేయబోనని మైనంపల్లి హనుమంతరావు అన్నారు. నా సవాల్‌కు హరీష్ రావు ముందుకు రావాలని ఆయన అన్నారు. నీకు మైనంపల్లి పీడ పోవాలంటే రాజీనామా చేసి నాతో ఎన్నికల్లో తలపడాలని ఆయన అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో మైనంపల్లి లేదా హరీష్ రావు ఒక్కరే ఉండాలన్నారు.

## కవిత బెయిల్‌పై 27న విచారణ

**22న సమాధానం ఇస్తామన్న ఇడి**

**న్యూఢిల్లీ, ఆగస్ట్20 :** ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 22లోగా సమాధానం ఇస్తామని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ మంగళవార సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈ కేసులో ఇప్పటికే సీబీఐ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసిందంటూ ఈడీ, సీబీఐ తరపు అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు.. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ధర్మాసనానికి తెలిపారు. ఈడీ కౌంటర్ అఫిడవిట్ సిద్ధమవుతోందని, 22లోగా దాఖలు చేస్తామని రాజు తెలిపారు. ఈ మేరకు కేసు విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది. ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ ఢిల్లీ హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ కవిత దాఖలు చేసిన పిటిషన్లపై ఈ నెల 12న సుప్రీంకోర్టు కేంద్ర దర్యాప్తు సంస్థల సమాధానం కోరింది. మద్యం పాలసీ కేసులో సీబీఐ, ఈడీ వేర్వేరుగా కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. మార్చి 15న హైదరాబాద్‌లో కవితను ఈడీ అరెస్టు చేసింది. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీపై తిహార్ జైలులో ఉన్నారు.

## బెయిల్‌పై కేజీవ్రాల్‌కు మళ్లీ నిరాశ

**27వరకు కేజ్రీవాల్ జ్యుడిషయల్ కస్టడీ**

**న్యూఢిల్లీ, ఆగస్ట్20 :** ఢిల్లీ లిక్కర్ పాలసీ కుంభకోణం కేసులో సీఎం అరవింద్ కేజీవ్రాల్‌కు మరోమారు నిరాశ ఎదురైంది. ఆయన జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీ కోర్టు ఆగస్ట్ 27 వరకూ పొడిగించింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేజీవ్రాల్‌ను కింగ్ పిన్‌గా పేర్కొంటూ ఈడీ అధికారులు ఈ ఏడాది మార్చి 21న అరెస్టు చేశారు. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజీవ్రాల్ ట్రయల్ కోర్టు, ఢిల్లీ హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించినా సానుకూల తీర్పు రాలేదు. అయితే.. సుప్రీంకోర్టు జోక్యంతో లోక్‌సభ ఎన్నికలకు ముందు కేజీవ్రాల్ కు మధ్యంతర బెయిల్ మంజూరైంది. తర్వాత ఆయన జూన్ 2న మళ్లీ కోర్టు ముందు లొంగిపోయారు. ఈడీ కేసులో సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసినప్పటికీ సీబీఐ కేసు విచారణ కొనసాగుతూనే ఉంది. దీంతో.. ఢిల్లీ సీఎం అర్వింద్ కేజీవ్రాల్ తీహార్ జైల్లోనే ఉన్నారు. సీబీఐ తనను వేధింపులకు గురిచేస్తున్నదని ఇప్పటికే కేజీవ్రాల్ ఆరోపించిన సంగతి తెలిసిందే. లిక్కర్ స్కామ్ కేసులో 2023 ఏప్రిల్ లో నన్ను విచారణకు పిలిచినప్పుడు సీబీఐకి పూర్తిగా సహకరించాను. కానీ ఈ కేసు దర్యాప్తు పేరుతో సీబీఐ నన్ను నిరంతరం వేధిస్తున్నది. ఇది చాలా తీవ్రమైన అంశం. నా అరెస్టు పూర్తిగా అక్రమం, రాజ్యాంగ విరుద్ధం. ఏ కేసులోనైనా రిమాండ్ ఉత్తర్వులు సాధారణం. కానీ ఇవి న్యాయ ప్రక్రియను దెబ్బతీసేందుకు దారితీస్తాయి. ఇప్పటికే కేసు విచారణ, ఆధారాల సేకరణ పూర్తయింది. అయినా సీబీఐ ఇలా వ్యవహరించడం సరికాదని గతంలో కేజీవ్రాల్ వ్యాఖ్యానించిన విషయం విదితమే. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి మనీలాండరింగ్ కేసులో కేజీవ్రాల్ ను మొదట ఈడీ అరెస్టు చేసింది. ఆ కేసులో జైల్లో ఉన్న ఆయనను జూన్ 26న సీబీఐ అరెస్టు చేసింది. ట్రయల్ కోర్టులో హాజరుపరచగా.. మూడ్రోజులు సీబీఐ కస్టడీకి అప్పగించడంతో పాటు ఈ నెల 12 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ కోర్టు ఆదేశాలు ఇచ్చింది. తన అరెస్టుతో పాటు ట్రయల్ కోర్టు ఉత్తర్వులను కూడా సవాల్ చేస్తూ కేజీవ్రాల్ వేసిన పిటిషన్ ఢిల్లీ హైకోర్టులో పెండింగ్‌లో ఉంది.

## సీఎం పదవిపై కన్నేసిన పొంగులేటి

**బిజెఎల్‌పి నేత మహేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**



**హైదరాబాద్, ఆగస్టు 20 (క్విక్ టుడే న్యూస్):** కర్ణాటకలో డీకేశివకుమార్‌లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలంగాణలో కీలక పాత్ర పోషిస్తున్నాడని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. 'పొంగులేటి ఇక్కడ డీకే శివకుమార్ పాత్ర పోషిస్తున్నాడు. ఢిల్లీలో కదిపే పావులు చూస్తే పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంకేదో పదవి ఆశిస్తున్నాడనిపిస్తోందని అన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి కన్ను సీఎం పదవిపై పడింది. సీఎంను కాదని కొడంగల్ అబివృద్ధి కాంట్రాక్టు పొంగులేటికి వచ్చింది. భట్టి ఉపముఖ్యమంత్రిగా సెకండ్ ప్లేస్‌లో లేరు. అమెరికా పర్యటనలో రేవంత్ తీసుకొచ్చిన వేల కోట్లు ఎప్పుడు వస్తాయి? ఎంత మందికి ఉద్యోగాలు వస్తాయి? సీఎం కుటుంబ సభ్యుల్లో ఎవరెంత పెట్టుబడి పెడుతున్నారు. వీటన్నింటిపై స్పష్టత ఇవ్వాలన్నారు. మంత్రిగా ఉన్న వ్యక్తి కంపెనీకి ప్రభుత్వ కాంట్రాక్టు రావడం చరిత్రలో లేదు. ఎస్కేలేషన్, ప్రైస్ హైక్ మీద మాకు అనుమానం ఉంది. తన వెంట కొంత మంది ఎంఎల్ఏలు ఉన్నారని భయపడి పొంగులేటి కి కాంట్రాక్టు ఇచ్చారా అన్నదానికి సీఎం సమాధానం చెప్పాలి. కొంత మంది ఎమ్మెల్యేలను వెంటబెట్టుకుని పొంగులేటి సీఎంను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని మహేశ్వర్‌రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు.

# పేదల జీవితాల్లో మార్పు కోసం యత్నం

**సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు**

**బ్రాక్ ప్రతినిధులతో మంత్రి సీతక్క భేటీ**



**హైదరాబాద్, ఆగస్టు 20 (క్విక్ టుడే న్యూస్):** నిరుపేదల జీవితాల్లో మార్పు తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు అమలు చేస్తోందని అన్నారు. అయితే ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా అనుకున్న స్థాయిలో అభివృద్ధి ఫలాలు పేదలకు చేరటం లేదని అన్నారు. పలు దేశాల్లో గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కోసం పని చేస్తున్న అంతర్జాతీయ సంస్థ బ్రాక్ ప్రతినిధులతో సచివాలయంలో మంగళవారం సమావేశమైన మంత్రి సీతక్క మాట్లాడుతూ మారు మూల ప్రాంతాల్లో విద్య, వైద్యం, ఉపాధి కల్పన వంటి రంగాల్లో పనిచేస్తున్న బ్రాక్, తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేసిందని అన్నారు. తెలంగాణ మారుమూల ప్రాంతాల్లో ప్రజల స్థితిగతులను, అమలవుతున్న సంక్షేమ పథకాల తీరును క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసిన బ్రాక్ ఈ సమావేశంలో ఆ వివరాలను మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మారిన పరిస్థితులు అవసరాల నేపథ్యంలో పేదలు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని అన్నారు. పేదరికం నుంచి వచ్చిన నాకు పేదలతో పేగు బంధం ఉందని అన్నారు. సమాజంలో ఇంకా అసమానతలు కొనసాగుతున్నాయని తెలిపారు. నిరుపేదలకు అట్టడుగు, వర్గ ప్రజలకు కనీస వసతులు ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బహు రూపాల్లో పేదరికం ఇంకా కొనసాగటం బాధాకరమని అన్నారు. పేదరికన్ని రూపుమాపే దిశలో అంతా కలిసి పని చేయాలని కోరారు. అందరం అంకితభావంతో పని చేస్తే పేదరికం అనేది ఉండదని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలన కోసం తమ ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని వివరించారు. క్షేత్రస్థాయిలో పథకాలు అమలవుతున్న తీరును బ్రాక్ వంటి సంస్థలు అధ్యయనం చేయడం అభినందనీయమని తెలిపారు. పేదరిక నిర్మూలన కోసం తమ పభుత్వం చేస్తున్న పోరాటంలో పాలుపంచుకోవాలని కోరారు. పేదలకు మెరుగైన విద్యా, వైద్యం, ఉపాధి కల్పనలో తమప్రభుత్వానికి చేయూత నివ్వాలని కోరారు. బ్రాక్ అడ్వైజర్ శ్వేతా బెనర్జీతో పాటు పలువు ప్రతినిధులను మంత్రి సీతక్క ఈ సందర్భంగా సన్మానించారు.

# స్కూల్ చిన్నారులపై స్వీపర్ లైంగిక వేధింపులు

**అట్టుడికిన మహారాష్ట్ర బద్లాపూర్ గ్రామం**

**రైలుపట్టాలపై బైఠాయించి ప్రజల ఆందోళన**

**విచారణకు ఆదేశించిన ప్రభుత్వం**



**ముంబై, ఆగస్ట్20 :** అభం శుభం తెలియని మూడు, నాలుగేళ్ల వయసున్న ఇద్దరు చిన్నారులపై టాయిలెట్‌లో ఓ స్వీపర్ లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన మహారాష్ట్రను కుదిపేస్తోంది. థానే జిల్లాలోని బద్లాపూర్‌లో ఓ స్కూల్‌లో జరిగిన ఈ అమానవీయ ఘటనను ఖండిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు, బంధువులు, స్థానికులు తమ ఆందోళనను కొనసాగిస్తున్నారు. చిన్నారులపై దుశ్చర్యకు పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేస్తూ దాదాపు ఏడు గంటలుగా బద్లాపూర్ రైల్వేస్టేషన్‌లో పట్టాలపై బైఠాయించి రైళ్ల రాకపోకల్ని అడ్డుకొంటున్నారు. రైళ్ల రాకపోకల్ని అడ్డుకోవద్దంటూ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని సైతం లెక్క చేయకుండా తమ నిరసనలు కొనసాగిస్తున్నారు. మహారాష్ట్ర మంత్రి గిరీశ్ మహజన్ నిరసనకారుల్ని శాంతింపజేసేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. బాధిత బాలికలకు న్యాయం చేయాలని, అరెస్టు చేసిన నిందితుడిని ఉరితీయాల్సిందేనంటూ ఆందోళనకారులు నినదించారు. రైల్వే ట్రాక్‌లను ఖాళీ చేయాలంటూ మంత్రి విజ్ఞప్తి చేసినా.. 'హ్యాంగ్.. హ్యాంగ్' అంటూ నినాదాలతో ఆ పరిసరాలను హోరెత్తించారు. డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడణవీస్‌కు సన్నిహితుడైన మంత్రి గిరీశ్ మహజన్.. బాలికల తల్లిదండ్రుల ఫిర్యాదుల్ని తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారుల్ని సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర దిగ్భాం÷-రతి వ్యక్తం చేసిందని.. నిందితుడిపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆరు గంటలకు పైగా కొనసాగుతోన్న రైల్ రోకోతో పలు లోకల్ రైళ్లు రద్దవ్వడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. నిరసనకారుల డిమాండ్లకనుగుణంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని చెప్పారు. అయినా ఆందోళనకారులు నిరసనల్ని విరమించలేదు. మరోవైపు, ఈ ఘటనపై డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడణవీస్ స్పందించారు. ఇద్దరు చిన్నారులపై లైంగిక వేధింపుల ఘటనను మహిళా ఐపీఎస్ నేతృత్వంలో విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఐజీ ర్యాంకు కలిగిన ఐపీఎస్ అధికారిణి ఆర్తి సింగ్‌ను దర్యాప్తు అధికారిగా నియమించినట్లు తెలిపారు. ఈ ఘటనపై వీలైనంత త్వరగా విచారించాలని, ఛార్జిషీట్‌ను దాఖలు చేయాలని, విచారణ కోసం ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ముందు ఈ అంశాన్ని ఉంచాలను కుంటున్నట్లు ఫడణవీస్ తెలిపారు. ఇలాంటి అనాగరిక, అమానవీయ చర్యకు తక్షణమే శిక్ష పడేలా పోలీసులు పూర్తిస్థాయిలో కృషిచేస్తున్నారని చెప్పారు. ఇదిలా ఉండగా.. ఈ ఘటనను రాజకీయం చేసేందుకు సుప్రియా సూలే, ఉద్ధవ్ ఠాక్రే వంటివారు చూస్తున్నారని దేవేంద్ర ఫడణవీస్ ఆరోపించారు. ఇలాంటి ఘటనలతో రాజకీయ లబ్ది పొందాలని విపక్షాలు చూడటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. విపక్షాలకు ఎలాంటి సానుభూతి లేదన్నారు. ఠాక్రే ఒక రాజనీతిజ్ఞుడిలా ప్రవర్తించాలి తప్ప ఇలాంటి సున్నితమైన అంశాలను రాజకీయం చేయరాదని హితవు పలికారు.

## రుణామాఫీ కాలేదంటూ నిరసనలు

**ఏపీజీవీబీకి తాళం వేసి రైతు ఆందోళన**

**ఖమ్మం, హైదరాబాద్, ఆగస్టు 20 (క్విక్ టుడే న్యూస్):** తమకు రుణమాఫీ కావడం లేదని ఆవేదన చెందిన ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన రైతులు ఏపీజీవీబీకి తాళం వేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఏపీజీవీబీ బ్యాంక్ పరిధిలో సుమారు 7 గ్రామాలకు చెందిన 200 మంది రైతులు తమకు రుణమాఫీ కాలేదని ఆందోళనతో మంగళవారం బ్యాంకు వద్దకు చేరుకున్నారు. తక్షణమే రూ.2 లక్షలు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం బేషరతుగా ఎలాంటి షరతులు, కొర్రీలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతుబంధు నగదు విడుదల చేయాలన్నారు. ఏపీజీవీబీ పరిధిలోని ఒక్క గ్రామంలో కూడా 50 శాతానికి మించి రుణమాఫీ జరగలేదని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన రైతుల రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కోసం వ్యవసాయాధికారుల కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ సాధారణ రైతులను తిప్పించుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా ఎలాంటి ఆంక్షలు లేకుండా సాగుచేసే ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## సిద్ధిపేటలో మరోమారు టెన్షన్ వాతావరణం

**కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట**

**సిద్ధిపేట, ఆగస్టు 20 (క్విక్ టుడే న్యూస్):** ఎమ్మెల్యే హరీశ్‌రావు క్యాంపు కార్యాలయం వద్ద ఫ్లెక్సీ వివాదం అనంతరం మరోసారి సిద్ధిపేటలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఓ వైపు భారాస తమ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసుకుంది. ఈ సమావేశంలో రుణమాఫీ కాని రైతులకు పార్టీ నుంచి ఎలాంటి సహకారం అందించాలనే అంశాలపై చర్చించుకుంటున్నారు. మరోవైపు రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా పొన్నాల రహదారి వద్ద ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కాన్వాయ్‌తో సిద్ధిపేట చేరుకున్నారు. హరీశ్‌రావు క్యాంపు ఆఫీస్ ముందు నుంచి ర్యాలీకి మైనంపల్లి ప్రయత్నించారు. ఈ క్రమంలో బ్లాక్ ఆఫీస్ చౌరస్తా వద్ద పోలీసులు, కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. పోలీసులు సర్ది చెప్పడంతో మరో మార్గం ద్వారా కాంగ్రెస్ నేతలు పాతబస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఇటు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం, భారాస శ్రేణల సమావేశం రెండూ ఒకేసారి కావడంతో జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి కార్యకర్తలు, నాయకులు సిద్ధిపేటకు చేరుకున్నారు. ఫ్లెక్సీ వివాదం అనంతరం ఇంత భారీ సంఖ్యలో కార్యకర్తలు సిద్ధిపేట పట్టణం మొత్తం మోహరించారు.

## హైకోర్టుకు వేణుస్వామి వ్యవహారం

**మహిళా కమిషన్ ఫిర్యాదులపై సవాల్**

**విచారణ నేటికి వాయిదా**





**హైదరాబాద్, ఆగస్టు 20 (క్విక్ టుడే న్యూస్):** ప్రముఖ జోతిష్యుడు వేణుస్వామి వివాదం తెలంగాణ హైకోర్టుకు చేరింది. ఇటీవల నటుడు అక్కనేని నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల నిశ్చితార్థంపై ఆయన చేసిన వ్యాఖ్యలకు గాను మహిళా కమిషన్ నోటీసులు ఇచ్చింది. తనకు నోటీసులు ఇవ్వడాన్ని హైకోర్టులో వేణుస్వామి సవాల్ చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన హైకోర్టు.. స్వామికి నోటీసులు ఇవ్వడానికి ఎలాంటి అర్హత ఉందని మహిళా కమిషన్‌ను ప్రశ్నించింది. అతను జ్యోతిష్యాల పేరుతో అసత్య, మోసపూరిత వ్యాఖ్యలు చేస్తున్నాడంటూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ హైకోర్టుకు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను బుధవారం నాటికి వాయిదా వేసింది. జ్యోతిష్యుడు వేణుస్వామి ప్రముఖులపై వ్యాఖ్యలు చేస్తూ తరచూ వార్తలో నిలుస్తుంటారు. గతంలోనూ ఆయన అనేక మంది సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాలపై మాట్లాడారు. నాగచైతన్య, సమంత వివాహ సమయంలోనూ వారు త్వరలో విడిపోతారంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. అలాగే కొణిదల ఉపాసన, యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ సహా అనేక మంది గురించి ఆయన తీవ్రంగా మాట్లాడారు. దీనిపై ఆయా హీరో, హీరోయిన్ల ఫ్యాన్స్ అతనిపై నిప్పులు చెరిగారు. యితే తాజాగా నాగచైతన్య, శోభితా నిశ్చితార్థం జరగగా.. వారు త్వరలో విడిపోతారంటూ వేణుస్వామి చేసిన వ్యాఖ్యలపై అక్కినేని ఫ్యాన్స్ మండిపడ్డారు. అసలే సమంతతో విడిపోయి ఇప్పుడిప్పుడే కుదుటపడుతున్న తమ అభిమాన హీరో జీవితం గురించి మాట్లాడడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త జంట వైవాహిక జీవితంపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని కొందరు జర్నలిస్టులు, ఫ్యాన్స్ ఆయనపై మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద ఆయనకు నోటీసులు జారీ చేశారు. అయితే నోటీసులు సవాల్ చేస్తూ ఆయన హైకోర్టు తలుపు తట్టారు.



# ప్రభాస్ సినిమాతో స్టార్ స్టేటస్

## ఇప్పుడంతా ఇమ్మాన్వీ ఇస్మాయిల్ కోసం సర్చ్



ప్రభాస్ పక్కన కథానాయికగా కొత్తమ్మాయి అనగానే, సోషల్‌మీడియా ఫోకస్ అంతా ప్రస్తుతం ఇమాన్వీ ఇస్మాయిల్ పైనే. అసలు ఈ అమ్మాయి ఎవరు.. ఎక్కడ్నుంచొచ్చింది? అంటూ ఆరాలు మొదలయ్యాయి. ప్రభాస్ పుణ్యమా అని రాత్రికి రాత్రి ఈ అమ్మాయి స్టేటస్ మారిపోయింది. తన ఇన్‌స్టాలో ఏకంగా లక్షమంది ఫాలోవర్లు ఒక్కరోజులో పెరిగిపోయారు. శంఖంలో పోస్తేనే కదా తీర్థం అన్నట్టు, ప్రభాస్ పక్కన హీరోయిన్ అనగానే స్టార్ అయి కూర్చుంది ఇమాన్వీ. బడా నిర్మాతలంతా ప్రభాస్ సినిమా తర్వాత తమ సినిమాల్లో ఈ అమ్మాయిని నటింపజేయడానికి అప్పుడే ప్రయత్నాలు ముమ్మరం చేశారట. అయితే.. మైత్రీ మూవీమేకర్స్ వాళ్లు మాత్రం తమ సంస్థలో ముందు మూడు సినిమాలు చేసేంతవరకూ ఇతర సినిమాలు ఒప్పుకోకూడదని కండీషన్ పెట్టారట ఈ ముద్దుగుమ్మకు. అంతేకాదు, దర్శకుడు అను రాఘవపూడి కూడా తన సినిమా పూర్తయ్యేంత వరకూ మరో సినిమా చేయడానికి వీల్లేదని షరతు విధించారట. ప్రభాస్‌తో ఆయన చేసే సినిమాకు కథానాయిక ఎవరైనా సరే, బల్క్ డేట్లు తనకు అవసరమట. పిలిచినప్పుడల్లా సెట్‌కి రావాల్సి ఉంటుందట. అందుకే బిజీ కథానాయికలను పక్కనపెట్టి ఇమాన్వీని తీసుకున్నారట అను రాఘవపూడి. ఏదేమైనా ఈ అందాలభామ రొట్టె విరిగి నేతిలో పడిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఛావా

కొంతకాలంగా బాలీవుడ్‌లో బయోపిక్‌ల ట్రెండ్ నడుస్తోన్న సంగతి తెలిసిందే! 'సామ్రాట్ పృథ్వీరాజ్', 'తానాజీ', 'పానిపట్', 'బాజీరావ్ మస్తానీ', 'పద్మావత్' సంజూ, మేరీకోమ్ ఇలా చాలా చిత్రాలు చక్కని విజయం, వసూళ్లు సాధించాయి. ఇప్పుడు మరో హిస్టారికల్ సినిమా వెండితెరపై దర్శనమివ్వబోతోంది. అదే 'ఛావా'. బాలీవుడ్ హీరో విక్కీ కౌశల్, నేషనల్ క్రష్ రష్మిక ప్రధాన పాత్రల్లో ఈ చిత్రం తెరకెక్కుతోందీ చిత్రం. 'మిమి', 'చుప్పి' ఫేమ్ దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ ఈ చిత్రానికి దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా తెరకెక్కుతోంది. సినిమాలో శంభాజీ భార్య ఏసుబాయి పాత్రలో నటించనుంది రష్మిక. తాజాగా ఈ మూవీ టీజర్‌ను విడుదల చేసిన చిత్ర బృందం అఫీషియల్‌గా రిలీజ్ డేట్‌ను ప్రకటించింది. డిసెంబర్ 6న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలిపింది. ఈ ప్రచార చిత్రంలో వందలాది మంది శత్రువులతో పోరాడే యుద్ధ వీరుడు శంబాజీగా తన నట విశ్వరూపం చూపించారు విక్కీ కౌశాల్. ఈ చిత్రం కోసం ఆయన గుర్రపు స్వారీ తో పాటు పలు విద్యలు నేర్చుకున్నారు. ఇంతకుముందు ఎప్పుడు విక్కీ ఇలాంటి వీరోచిత పాత్ర చేయలేదు. ఈపాత్ర ఆయన కెరీర్‌కు ల్యాండ్ మార్క్ అవుతుందని చెబుతున్నారు. ప్రస్తుతం ఈ టీజర్ సినీ ప్రియులను బాగా ఆకట్టుకుంటోంది.





# కోలుకుని ఇంటికి చేరుకున్న గాయని సుశీల

ప్రముఖ గాయని, పద్మభూషణ్ పురస్కార గ్రహీత పి.సుశీల పూర్తి ఆరోగ్యంతో ఇంటికి చేరుకున్నారు. తాను క్షేమంగా ఉన్నానంటూ అభిమానుల కోసం తాజాగా ఒక వీడియో విడుదల చేశారు. రెండురోజుల క్రితం ఆమెకు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే చెన్నైలోని కావేరి ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స తీసుకున్న సుశీల క్షేమంగా ఇంటికి చేరుకున్నారు. ఈ మేరకు ఆమె మంగళవారం ఓ వీడియో షేర్ చేశారు. ఇప్పుడే నేను ఇంటికి చేరుకున్నారు. పూర్తి ఆరోగ్యంతో వైద్యులు నన్ను ఇంటికి పంపించారు. అభిమానుల ప్రార్థనలే నన్ను రక్షించాయి. దేవుడిన నమ్మిన వాడు ఎప్పుడూ చెడిపోడు. నన్ను ఆ భగవంతుడు రక్షించినట్లే మిమ్మల్ని అందరినీ కూడా కాపాడుతాడు. మీ అందరికీ నా కృతజ్ఞతలు. మీరందరూ ఎప్పుడూ చల్లగా ఉండాలి.' అని ఆమె కోరుకున్నారు. అలాగే కావేరి ఆస్పత్రిలో ఆమెను ఎంతో జాగ్రత్తగా చూసుకున్నారని సిబ్బందికి, వైద్య బృందానికి వారికీ కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు, తమిళంతోపాటు పదికిపైగా భాషల్లో 45 వేలకు పైగా పాటలు పాడిన సుశీల కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకున్నారు.

# ఓజిలో భాగస్వామ్యం కావడం అదృష్టం

## హీరోయిన్ ప్రియాంక అరుల్ మోహన్

ప్రముఖ కథానాయకుడు పవన్ కల్యాణ్ నటిస్తోన్న చిత్రం 'ఓజీ' ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్ సుజీత్ దర్శకత్వంలో రానుంది. ఇందులో పవన్ సరసన ప్రియాంక అరుల్ మోహన్ కనిపించనున్నారు. తాజాగా 'సరిపోదా శనివారం' ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రియాంక మాట్లాడుతూ 'ఓజీ' అవకాశం గురించి పంచుకున్నారు. 'ఓజీ లాంటి గొప్ప కథలో భాగం కావడం, వపన్ సర్ పక్కన నటించడం నా అదృష్టం. ఆ అవకాశం ఇచ్చిన దర్శకనిర్మాతలకు ధన్యవాదాలు. పవన్ కల్యాణ్, నాని ఇద్దరూ క్రియేటివ్‌గా ఉంటారు. నాని సినిమాల గురించి ఎప్పుడూ కలలు కంటారు. పవన్ ఎప్పుడూ ప్రజల గురించి ఆలోచిస్తుంటారు' అని ప్రియాంక చెప్పారు. పవన్ కల్యాణ్ ప్రజల్లోకి వెళ్లడం కోసమే సినిమాల్లోకి వచ్చారేమో అనిపిస్తుంటుందని హీరో నాని అన్నారు. ఇక తాజాగా 'ఓజీ' గురించి హరీశ్ శంకర్ కూడా మాట్లాడారు. 'ఓజీ' టీజర్ చూసి ఆశ్చర్యపోయినట్లు చెప్పారు. దానికి తమన్ అందించిన సంగీతం మరో స్థాయిలో ఉందని ప్రశంసించారు. ఈ చిత్రం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. వీళ్లిద్దరూ 'ఓజీ' గురించి చెప్పడంతో ఎక్స్‌లో ఈ హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్ అవుతోంది. ఈ సినిమా విషయానికొస్తే.. ముంబయి - జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతోంది. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మి ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. అర్జున్ దాస్, వెంకట్, శ్రియారెడ్డి తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు.




# యూవీ జీవితం ఆధారంగా బయోపిక్

క్రీడా రంగానికి చెందిన బయోపిక్‌లు ఇప్పటికే ఎన్నో వెండితెరపై అలరించాయి. ఆయా వీరుల కథలను తెరపై చక్కగా ఆవిష్కరించారు. ఇప్పుడు వాటి సరసన క్రికెటర్ యువరాజ్ సింగ్ బయోపిక్ కూడా చేరనుంది. భారతీయ క్రికెట్ చరిత్రలో యువరాజ్ సింగ్ ఓ సంచలనం. ఒక్క ఓవర్‌లో ఆరు సిక్స్‌లు కొట్టిన ఘనత ఆయనది. ఇప్పుడీ క్రికెట్ వీరుడి జీవిత చరిత్ర సినిమాగా రానుంది. తాజాగా దీనిపై అధికారిక ప్రకటన రావడంతో సినీ, క్రీడాభిమానులు ఆనందపడుతున్నారు. బాలీవుడ్ ప్రముఖ నిర్మాణసంస్థ టీ సిరీస్ యువరాజ్ సింగ్ బయోపిక్‌ను రూపొందించనుంది. నిర్మాతలు భూషన్ కుమార్, రవిభాగ్ చందక్ ఈ విషయాన్ని వెల్లడించారు. త్వరలోనే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలను ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ చిత్రంలో హీరోగా ఎవరు కనిపిస్తారా అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అంతే కాదు యువీ బయోపిక్‌లో ఏం చూపిస్తారనేది కూడా చర్చ మొదలైంది. యువరాజ్ సింగ్ జీవితం ఓ పోరాటం. క్యాన్సర్ తో పోరాడి ఆయన ఎంతోమందిలో మనోధైర్యాన్ని నింపారు. ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. అయితే ఇప్పుడీ చిత్రంలో కేవలం క్రికెట్‌కు సంబంధించిన విషయాలనే చెబుతారా లేదా క్యాన్సర్‌తో అతడు చేసిన పోరాటాన్ని కూడా చూపిస్తారా అన్నది తెలియాలంటే కొంతకాలం వేచిచూడాల్సిందే!

**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com